
RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# శారదాపీఠానికి గిడుగు, కిచ్చెన్న

- భూములు కేటాయింపు కొనసాగింపు - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను వివరించిన నేతలు



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
కోకాపేటలో విశాఖ శారదా పీఠానికి కేటాయించిన భూములను కొనసాగిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం పంపిన సమాచారాన్ని రాష్ట్ర నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో కలిసి ఉత్తరాధికారి శ్రీ.స్వత్మానందేంద్ర సరస్వతి స్వామికి అందజేశారు.జలమండలికి కేటాయించిన శారదాపీఠం భూములను తిరిగి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, గిడుగు రుద్రరాజు శారదాపీఠానికి వెళ్లి వివాదానికి తెరదించారు.

# సరూర్ నగర్ ఈత కొలను -- ఆధునిక సదుపాయాలతో ఘన పునఃప్రారంభం.

- డీఎస్డీఓ వెంకటేశ్వరరావుకు హృదయపూర్వక వీడ్కోలు



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్: మార్చి 1;**
సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలోని ఈత కొలను సమగ్ర పునరుద్ధరణతో కొత్త రూపు దాల్చింది. నీటి మట్టాన్ని పెంచి, ఆధునిక సదుపాయాలతో కొత్త డైవింగ్ బ్లాక్స్ ఏర్పాటు చేయడంతో ఈ స్విమ్మింగ్ పూల్ జిల్లా, రాష్ట్ర స్థాయి మరియు ఇతర అధికారిక పోటీల నిర్వహణకు పూర్తిగా అనుకూలంగా మారింది. ప్రస్తుతం సవరించిన ఈ ఈత కొలను అన్ని రకాల పోటీలకు సిద్ధంగా ఉంది.ఈ పునరుద్ధరించిన ఈత కొలనును ఫిబ్రవరి 28న డీఎస్డీఓ మరియు సరోర్నగర్ స్టేడియం ఇన్చార్జ్గా ఉన్న శ్రీ ఈ. వెంకటేశ్వర రావు ఘనంగా పునఃప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జిమ్నాస్టిక్స్ కోచ్ శ్రీమతి స్వర్ణలత , స్విమ్మింగ్ పూల్ కోచ్ శ్రీ సంజయ్ సింగ్ , ప్రారంభం నుంచే ఈత విభాగంతో అనుబం ధంగా ఉన్న ఈతగాడు శ్రీ మహేష్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, సాంప్రదా యబద్ధంగా జరిగింది.ఇకపై ఈ ఈత కొలను వచ్చే వారంనుంచి క్రీడాకారులు మరియు ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండనుంది.అదే రోజు డీఎస్డీఓగా సేవలందించిన శ్రీ ఈ. వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్టేడియం సిబ్బంది ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు



# అసైన్డ్ భూములు తీసుకుంటే లేఅవుట్లల్లో ప్లాట్లు: కేఎల్ఆర్

- గుర్రంగూడ భూ సాగులో ఉన్న పేదలకు న్యాయం చేస్తాం



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** బడుగు, బలహీనవర్గాలకు నాడు ఇందిరమ్మ రాజ్యంలో భూములు ఇస్తే... నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.గుర్రంగూడలో దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను లాక్కొబోమని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. సాగులో ఉన్న రైతులను ఒప్పించి... తగిన ప్లాట్లను కేటాయిస్తామని.... లేఅవుట్లు వేసి సకల సదుపాయాలు కల్పిస్తామని కిచ్చెన్న చెప్పారు. ఇప్ప టికే ఆర్టీసీ డిపో కోసం తీసుకున్న భూముల సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.ప్లాట్ల అసోసియేషన్ కు, ఎస్సీల మధ్య నెలకొన్న విబేధా లను పరిష్కరించి దాదాపు 160 ఎకరాల భూ సమ స్యను తీర్చేందుకు అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడుతానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులకు కేఎల్ఆర్ ఫోన్కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి వివరాలు సేకరించారు. పేదలకు పూర్తి న్యాయం చేస్తామని ఎలాంటి ఆందోళన, భయాలు అక్కర్లలేదని కిచ్చెన్నగారు స్పష్టం చేశారు. ఆర్టీసీ తీసుకున్న భూముల్లో ప్లాట్ల యాజమానులకు, దళితులకు మధ్య ఉన్న విబేధాలను త్వరగా పరిష్కరించాలని అధికారులను లక్ష్మారెడ్డి కోరారు.

# తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా తగ్గేదేలే

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- పట్నం చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీదేనని ఉద్ఘాటన
- నూతన కౌన్సిలర్లతో సమావేశమైన మంచిరెడ్డి
- బిఆర్ఎస్ కు మద్దతుగా మరో కౌన్సిలర్
- మరింత పట్టు బిగించిన బిఆర్ఎస్



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 1:-**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రలోభాలకు తలొగ్గి అధికారులు ఎన్ని తప్పుడు పనులు చేసినా ఏమాత్రం వెనక్కి తగ్గేది లేదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఉద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతోపాటు, పార్టీకి మద్దతిస్తున్న మరో ఇద్దరు కౌన్సిలర్లతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆదివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు స్పష్టంగా బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా తీర్పు ఇచ్చారని చెప్పారు. ఓటమిని తట్టుకోలేక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిచ్చిపట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజా తీర్పును హుందాగా గౌరవించాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటమిని తట్టుకోలేక ఎమ్మెల్యే రిటర్నింగ్ అధికారి, ఎసిపిని అడ్డుపెట్టుకుని ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అధికారులకు ఇబ్బంది కలుగుతుందని ఇప్పటి వరకు ఓపిక పట్టామని , ఇక వారి భరతం పడతామని ఆయన చెప్పారు. రెండు రోజులు స్పష్టమైన కోరం ఉన్నా రిటర్నింగ్ అధికారి ఎమ్మెల్యే వత్తిడికి తలొగ్గి కాలయాపన చేసి చైర్మన్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించకుండా వాయిదా వేశారని ఆయన విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎసిపి అడ్డగోలుగా వ్యవహరించారని , తప్పులు చేశారని , బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారని అయినా ఓపిక పట్టామని ఆయన చెప్పారు. మా మంచితనాన్ని వారు చేతగానితనంగా భావించి చిల్లరగా ప్రవర్తిస్తున్నారని , ఇక ఏమాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఎసిపి , రిటర్నింగ్ అధికారి ఆగడాలపై న్యాయపోరాటం చేస్తామని , రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటికి ఫిర్యాదు చేసి పోరాడుతామని , ప్రజా ఉద్యమాలను చేపడతామని ఆయన తేల్చి చెప్పారు. ఎప్పటికైనా తప్పుడు అధికారులని వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే 14 మంది అభ్యర్థుల మద్దతు ఉందని మరో అభ్యర్థి నేరుగా పార్టీలో చేరనున్నారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించే దమ్ము ఆ పార్టీ ఎమ్మెల్యేకు లేదని ఆయన విమర్శించారు. ప్రజలిచ్చిన సంపూర్ణ మద్దతుతోనే మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకుడు ముత్యాల భాస్కర్ , బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ , చీరాల రమేష్ , చిలుకల బుగ్గరాములు , 14 మంది కౌన్సిలర్లు , సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిర్దాక్షనియంగా కోడి పిల్లలను సజీవంగా కాల్చివేస్తున్న హ్యాచరీస్ మన్నెగూడ

**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 1:-**
రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సర్కిల్ మన్నెగూడలో ఉన్న ఎా= హాచరీస్ పరిధిలో బ్రతికున్న కోడి పిల్లలను దహనం చేస్తుండడంతో పాటు వ్యర్థాలను, ప్లాస్టిక్ చెత్తను ఇష్టారీతిగా తగల పెడుతున్నారని పక్క పొలాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం చేయడానికి పొలాల్లోకి వెళ్తే, వ్యర్థాల నుండి వచ్చే వాసనను భరించలేకపోతున్నామని తెలిపారు. ఈ కంపెనీ ఓ మాజీ వీూ ది కావడంతో ఎవరూ ఏమీ మాట్లాడలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






# మార్చి 2 న తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి 01 03 2026 ఆదివారం. హైదరాబాద్**
ఏ ఐ సి సి లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మర్చి 2 న తెలంగాణ లో పర్యటించనున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి లో నిర్వహించనున్న డి సి సి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథి గా హాజరుకానున్నారు.రాహుల్ గాంధీ ఒక రోజు పర్యటన సంబదించిన పూర్తి వివరాలు ఏ ఐ సి సి విడుదల చేసింది.రేపు ఉదయం 9:20 కి ప్రత్యేక విమానంలో శంషాబాద్ కు రాహుల్ గాంధీ10:20 కి హెలికాప్టర్ లో శంషాబాద్ నుండి వికారాబాద్ కు ఉదయం 10:30 కు వికారాబాద్ చేరుకోనున్న రాహుల్ గాంధీ 10:30 నుండి 4:30 వరకు డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలకు దిశానిర్దేశం సాయంత్రం 5:00 కు శంషాబాద్ నుండి ఎయి రిండియా విమానం లో తిరుగు ప్రయాణం అవుతారు. మరో వైపు రాహుల్ గాంధీ పర్యటన దృష్యా తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు వికారాబాద్ లో భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. పర్యటన పొడవున పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

# గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం





**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో.. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి రథోత్సవము ఊరేగింపు జరిగింది అందులో భాగంగా కందుకూరు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో లైన్మెన్ రామనాథం గుమ్మడవెల్లి సర్పంచ్ మహేష్ గౌడ్. కొలను గూడ సర్పంచ్ గొరికేల బీరప్ప, ఉప సర్పంచ్ సంతోష్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్, ఏ కుల మల్లేష్, గోల్డ్ మాన్ శివ కుమార్, టైగర్ కుమార్, గణేష్, వివిధ సంఘ నాయకులు వార్డ్ నెంబర్ గ్రామ ప్రజలుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

